జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం, ఏప్రిల్ 18, 2024 పేజీలు : 08

## గత ప్రభుత్వం తరుగు పేరిట రైతన్నలను మోసం చేసింది

మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



2లో..



# కమనీయం రమణీయం

## రాజన్న సన్నిధిలో వైభవోపేతంగా

- శ్రీ సీతారాములోరి కళ్యాణం
- శ్రీ సీతారాములోరీ సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- కళ్యాణ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా జోగినిలు, హిజ్రాలు
- భక్తజనసంద్రమైన రాజన్న క్షేత్రం

శ్రీ సీతారాముల కళ్యాణం బుధవారం వైభవోపేతంగా జరిగింది. ఆలయ చైర్మన్ ఛాంబర్ ముందున వేదికను ప్రత్యేకంగా ముస్తాబు చేసి ఉత్సవమూర్తులను గర్భగుడిలోంచి ఆలయాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కళ్యాణవేదికకు భజాభజంత్రీలతో తీసుకవచ్చి, నెత్తిన జిలకర్ర బెల్లం పెట్టి, బాసిగం పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. తదుపరి వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సుమూహుర్తంలో బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలతో కళ్యాణ తంతు నిర్వహించారు.



## ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే

కోరుట్ల ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి: శ్రీరామనవమి పురస్కరించుకుని పట్టణంలోని రామాలయం వెంకటేశ్వర్లు దేవాలయము మరియు అను దేవాలయాలలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం శ్రీరామనవమిని సందర్భంగా పలు ఆలయాల్లో సీతారాములవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ను సన్మానించారు. అర్చకులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వచనాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కోరుట్ల పట్టణ బి ఆర్ఎస్ అధ్యక్షుడు అన్నం అనిల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేశం, కౌన్సిలర్లు జిందాల్ లక్ష్మీనారాయణ మరియు బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రాములోరి కళ్యాణ మహోత్సవం



బీరుపూర్ (సారంగాపూర్), ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి): సారంగాపూర్ మండల్ పెంబట్ల శ్రీ దుబ్బరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల వారి కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. హనుమాన్ దీక్షపరులు మాతలు చిన్నారులు అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ పొరండ్ల శంకరయ్య, మాజీ ధర్మకర్తలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని కార్యనిర్వహణాధికారి వద్దూరి అనూష తెలిపారు.

## సీతారాముల కళ్యాణం లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి: పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయం, రామాలయలలో శ్రీరామనవమి పురస్కరించుకుని జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బుధవారం జరిగిన సీతారాముల కల్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జువ్వాడి కృష్ణారావుకు వేద ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజుం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్ వార్డ్ కౌన్సిలర్ మోర్గాడ్ లక్ష్మీనారాయణ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సత్య నారాయణ మ్యాకల నర్సయ్య, సేనపతి రాజు, నేమూరిభూమయ్య జక్కుల ప్రసాద్, ఎంబేరి సత్యనారాయణ , అయిండ్ల గణేష్ ఉన్నారు ఈ సందర్భముగా ఆలయ కమిటీ సభ్యులు జువ్వాడి కృష్ణారావు ను ఘనంగా సన్మానించారు.

# కమనీయం రమణీయం

వేములవాడ, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రంలో ప్రతీ ఏటా శ్రీ రామనవమి సందర్భంగా నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణం బుధవారం వైభవోపేతంగా జరిగింది. సీతారామచంద్ర స్వామి కళ్యాణ ఘట్టం తిలకించడానికి తెలంగాణ జిల్లాలతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, తదితర ప్రాంతాల నుండి సుమారు 50వేల మంది భక్తులు, శివ పార్వతులు, జోగినిలు, హిజ్రాలు హాజరయ్యారు. ఉదయం శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి పంచోపనిషత్తు ద్వారా అభిషేకాలు నిర్వహించారు. శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాలను ఆలయం నుండి కళ్యాణ వేదిక వద్దకు పల్లకి సేవలో తీసుకువచ్చారు. ఆలయ అర్చకులు వేద మంత్రోత్సవాల మధ్య దాదాపు 2 గంటలకు పైగా ఈ వివాహ మహోత్సవం వేడుకలు జరిగాయి, చైర్మన్ చాంబర్ ఎదుట అందంగా పూలతో అలంకరించిన కళ్యాణ వేదికలో వేద మంత్రోత్సవాల మధ్య శ్రీ కళ్యాణం జరుగుతుంటే మరో వైపు ఇక్కడ జోగినిలు, శివపార్వతులు ఒకరిపై ఒకరు తలంబ్రాలు పోసుకుంటు శివుడిని పెళ్లాడారు. కళ్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. చలువ పందిళ్లు, త్రాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేశారు. కళ్యాణం అనంతరం పార్కింగ్ ప్లేస్ లో దాదాపు 20వేల మందికి అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఉత్సవ మూర్తులతో పాటు శ్రీ సీతారామచంద్రస్వామి విగ్రహాలను రథములపై ప్రతిష్టించి, దేవాలయం ముందు నుండి వేణుగోపాలస్వామి ఆలయం వరకు రథోత్సవం మేళ తాళాలు, నృత్యాలతో కన్నుల పండుగ జరిగింది. రాత్రి అద్దాల మండపంలో డోలోత్సవం, ఏకాంత ఉత్సవం జరిగింది. ఈ కళ్యాణ వేడుకల్లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, డీఎస్పీ నాగేంద్ర చారి, ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్ లతో పాటు భక్తులు పాల్గొన్నారు.

### శివుడిని పెళ్లాడిన శివపార్వతులు

రాజన్న సన్నిధిలో సీతారాముల కళ్యాణోత్సవం జరుగుతుంటే స్త్రీ, పురుష బేధం లేకుండా శివపార్వతులు కొత్త బట్టలతో కాళ్లకి రాగి మట్టెలు, చేతులకు రాగికంకణాలతో స్వామివారిని పెళ్లాడుతున్నట్లుగా ఊహించుకుని చేతిలో త్రిశూలం, గంట, భుజానికి జోలే, నెత్తిలో జీలకర్ర, బెల్లంతో పరస్పరం తలంబ్రాలు పోసుకున్నారు. రాజన్న సన్నిధిలో శివకళ్యాణ ఉత్సవాల్లో కాకుండా సీతారాముల కళ్యాణం రోజున శివుడిని పెళ్లాడటం విశేషం. కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు, పోలీసులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

### శ్రీ సీతారాములోరి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగిన కళ్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, రైతు వర్గంతో పాటు ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఆ శ్రీరాముడు ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. త్రేతా యుగంలో రాముడి పరిపాలన వలె ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. ఆ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.

### భక్తజనసంద్రమైన రాజన్న క్షేత్రం..

శ్రీరాములోరి కళ్యాణం సందర్భంగా రాజన్న క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. రాష్ట్రం నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి చేరుకున్నారు. కళ్యాణం సందర్భంగా మంగళవారం రాత్రి నుంచి ఆలయానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రాత్రి నుండే ఆలయంలోని ధర్మగుండంలో స్నానాలు చేసిన భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లల్లో భారులు తీరారు.

### జోగినీలు, హిజ్రాలు, శివపార్వతుల ప్రత్యేక ఆకర్షణ..

వేములవాడలో శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా ఆలయంలో హిజ్రాలు, జోగినుల సందడి ఆకట్టుకుంది. భారీగా తరలివచ్చిన భక్తుల్లో ఎక్కువ మంది జోగినిలు, హిజ్రాలు,శివపార్వతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. శ్రీ సీతారామ కళ్యాణానికి హిజ్రాలు, జోగినులు రావడం అనాదిగా కొనసాగుతుంది. శ్రీరాముడు వనవాసంలో హిజ్రాలకు వరం ఇచ్చాడని అర్ధనారీశ్వరుడిగా పేరున్న శివుడ్ని రామకళ్యాణంలో పెళ్లిచేసుకోవడం వేములవాడలో విశిష్టత. వేములవాడ పట్టణంలోని జాత్రాగ్రౌండ్, బదిపోచమ్మ వీధుల్లో హిజ్రాలు సంచరించారు. ఆలయంలో జోగినులు, హిజ్రాలు సందడి చేశారు. రామ కళ్యాణం సందర్భంగా హిజ్రాలు చేసిన సందడి భక్తులను ఆకట్టుకుంది. శ్రీసీతారామ కల్యాణం సందర్భంగా భారీ భద్రతను డీఎస్పీ నాగేంద్ర చారి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు

# వేదమంత్రోచ్చరణల నడుమ శ్రీసీతారాముల కళ్యాణం

### ప్రత్యేక పూజలు చేసిన వొడితెల ప్రణవ్

హుజూరాబాద్ / ప్రజా జ్యోతి :శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండలంలోని చెల్పూర్ గ్రామంలోని రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయాన్ని మామిడి తోరణాలు, పూలదండలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీసీతారాముల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించారు. గ్రామ పురోహితులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ, అర్చకులు వెంకటేశ్వరాచార్యులు, దామెర వెంకటరమణాచార్యులు, నండూరి రాంబాబుచార్యుల వేదమంత్రోచ్చరణల నడుమ శ్రీసీతారాముల కళ్యాణ తంతును నిర్వహించగా భక్తులు తిలకించి భక్తిమయంలో మునిగిపోయారు. కళ్యాణ తంతు ముగిసే వరకు శ్రీసీతారాముల నామస్మరణలు ఆద్యాంతం మారుమ్రోగాయి. శ్రీసీతారాముల కళ్యాణం యొక్క విశిష్టతను పురోహితులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ భక్తులకు వివరించారు. ప్రతి యేడాది శ్రీరామనవమి రోజున స్వామి వారి కళ్యాణాన్ని రామాలయంలో జరిపించడం అనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదానం చేశారు. అంతకు ముందు హనుమాన్ దేవాలయం వద్దఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.



### వొడితెల ప్రణవ్ ప్రత్యేక పూజలు

శ్రీరామ నవమి సందర్భంగా రామాలయంలో జరిగిన శ్రీసీతారాముల కళ్యాణానికి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ వొడితెల ప్రణవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికి ప్రత్యేక పూజల తర్వాత దేవుని ఆశీర్వచనలు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

### శ్రీ సీతారాముల సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో అంగరంగ వైభవంగా జరిగిన కళ్యాణ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఆ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, రైతు వర్గంతో పాటు ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఆ శ్రీరాముడు ని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలన్నారు. త్రేతా యుగంలో రాముడి పరిపాలన వలె ప్రస్తుతం ప్రజా ప్రభుత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. ఆ స్వామివారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.

# గత ప్రభుత్వం తరుగు పేరిట రైతన్నలను మోసం చేసింది

### ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

మంథని, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీరామ్ నగర్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఐటీ ,పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ గ్రామ గ్రామాన ప్రజలందరూ కలిసి సీతారాముల కళ్యాణం జరపడం ఆనందదాయకం అన్నారు. రాష్ట్రంలో రామ రాజ్యం రావాలని ఆకాంక్షించారు. ఆరోజు రాముడు ధర్మ మార్గంతో నడిచి, రాజ్యపాలనలో ఎన్ని ఇబ్బందులు వచ్చిన, రాక్షసులు ఎంతమంది అడ్డంకులు సృష్టించిన,ధర్మాన్ని వీడకుండా అన్ని వర్గాలకు సంబంధించిన ప్రజలకు న్యాయం చేసే ప్రయత్నంలో రామరాజ్యం నడిపించిన ఆ రామచంద్ర మూర్తి చూపెట్టిన మార్గంలో ఈరోజు ప్రతి ఒక్కరు కూడా నడవాలని అన్నారు. రాముల వారి ఆశీస్సులతో అందరూ బాగుండాలని, ఆయు,ఆరోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ రోజు దేవుని ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదే విధంగా రైతులకు సంబంధించి రాబోయే కాలంలో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, వచ్చే ఖరీఫ్ కు సంబంధించిన రైతు సోదరులకు ఎక్కడ ఇబ్బంది రాకుండా ఆ రైతన్నలకు స్వామి వారి ఆశీర్వాదం ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం తరుగు పేరిట రైతులను మోసం చేసిందని అన్నారు.పూర్తిస్థాయిలో ఎక్కడ కూడా ఒక గింజ కూడా తరుగు పేరిట రైతులను మోసం చేయకుండా కొనుగోలు చేసే విధంగా అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. రెండు మూడు రోజులలో కనీస మద్దతు ధర తో ధాన్యం కొనుగోలు చేస్తామని, రైతులకు న్యాయం జరిగే విధంగా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు భక్తులు ప్రజలు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా శ్రీ సీతారాముల కళ్యాణం

**పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్**
**స్వామివారిని దర్శించుకున్న మంత్రి పొన్నం**
**సాదాసీదాగా కళ్యాణం తిలకించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**
**భారీగా పోలీసు బందోబస్తు**
**రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో మహా అన్నదానం**
**పలు స్వచ్ఛంద సంస్థల సామాజిక సేవ**
**జైశ్రీరామ్ నామస్మరణతో మార్మోగిన ప్రాంగణం**

జమ్మికుంట, ఏప్రిల్17( ప్రజా జ్యోతి): అపర అయోధ్య ఇల్లందకుంటలో శ్రీ సీతారాముల కల్యాణం బుధవారం వైభవంగా నిర్వహించారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉదయాన్నే ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకిలో ఊరేగించారు.సీతా సమేతంగా రాముల వారిని ప్రత్యేక పల్లకీలో ఆలయ ప్రధాన ద్వారం నుంచి పల్లకిపై మేళ తాళాలతో స్వామి వారికి ఎదుర్కోళ్లు నిర్వహించారు. కళ్యాణ మండపంలోకి తీసుకొచ్చారు..వేడుకల్లో మహిళల కోలాట నృత్యాలు,డప్పు వాయిద్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రభుత్వం తరపున కలెక్టర్ పమేలా సత్పతి, ఆలయ కార్యనిర్వాహక అధికారి కందుల సుధాకర్ స్వామి వారికి సమర్పించిన ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను మేళతాలాలతో కళ్యాణ మండప వేదిక వద్దకు తీసుకొనిరగా పూజారులు ఉత్సవ మూర్తులకు పట్టు వస్త్రాలు అలంకరించారు...ముత్యాలు, పగడాలు, పచ్చలహారంతో సీతారాములు మెరిసిపోయారు.ఆలయ ప్రధాన అర్చకులు శేషం రామాచార్యులు, ఆలయ అర్చకులు వంశీధరాచార్యులు, శేషం సీతారామాచార్యులు వేదమంత్రోశ్చారణ మధ్య కల్యాణం తంతు ప్రారంభించారు. మొదట స్వామివారికి యజ్ఞోపవీతం చేయించారు.అభిజిత్ లగ్న సుముహూర్తమున మధ్యాహ్నం 12:30 గంటలకు శ్రీ సీతారాములకు జీలకర్ర బెల్లం కార్యక్రమాన్ని జరిపించారు.మంగళసూత్రం రాములోరి చేతి దగ్గర స్పర్శించి మాంగళ్యధారణ చేయించారు. ఏడాదికోసారి జరిగే అద్భుతఘట్టం రాములోరి కళ్యాణం చూసి భక్తులంతా పులకించిపోయారు. కొలిచిన వారి కొంగుబంగారంగా ప్రతీతి ఉన్న అపర భద్రాద్రి రామయ్య కళ్యాణంలో పాల్గొన్న భక్తులు రామనామాన్ని స్మరించారు. కళ్యాణ వేదిక ప్రాంగణమంతా భక్తుల జయజయ నినాదాలతో, మార్మొగిపోయింది.

### ముత్యాల తలంబ్రాలు- పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్

సాధారణంగా ఇల్లందకుంట శ్రీ సీతారాముల కళ్యాణం కి ప్రతి ఏటా ఆనవాయితీగా శ్రీరామ నవమికి ప్రభుత్వం తరఫున జిల్లా మంత్రి అయిన నియోజకవర్గ ఎమ్మెల్యే కానీ పట్టువస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు. అయితే ప్రస్తుతం తెలంగాణలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కొడ్ అమలవుతుండడం తో ఈ సారి ప్రభుత్వం తరఫున కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం సీతారాముల కళ్యాణ అంతు పూర్తయింతవరకు సాధారణ భక్తుల వలె కళ్యాణాన్ని తిలకిస్తూ మొక్కులు చెల్లించారు.

రాములవారిని దర్శించుకున్న మంత్రి పొన్నం దంపతులు: ఇల్లందకుంట శ్రీసీతారామచంద్రస్వామి కల్యాణానికి జిల్లాలోని అందరు అధికారులు హాజరై స్వామి వారికి మొక్కులు చెల్లించుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు సీతారాముల కళ్యాణం ఘట్టం కంటే ముందే హాజరై గర్భగుడిలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.. అనంతరం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు పరిశీలించారు..భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు తెలిపారు.. వారి వెంట హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కళ్యాణ వేదిక వద్ద సీతారాముల కళ్యాణం పూర్తి అయ్యేంత వరకు కళ్యాణం వీక్షించారు..

### సాదాసీదాగా కళ్యాణం తిలకించిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎంపీ బోయినపల్లి

అపర భద్రాద్రి, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి హాజరైన రాజకీయ ప్రముఖులు ఎన్నికల కోడ్ నేపథ్యంలో సాదాసీదాగా వచ్చి కళ్యాణం తిలకించారు.. హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దంపతులు సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పట్టు వస్త్రాలు తలంబ్రాలను కళ్యాణ వేదిక వద్దకు సాదాసీదాగా మోసుకొని వచ్చి ఆలయ అర్చకులకు అందించారు అనంతరం వారు కళ్యాణ మండపం ఎదురుగా సాదాసీదాగా నేలపై కూర్చొని కళ్యాణ ఘట్టం తిలకించారు..అనంతరం కళ్యాణ వేదిక వద్దకు వచ్చిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ దంపతులు స్వామివారిని దర్శించుకుని కళ్యాణ వేదిక ఎదురుగా వారు కూడా నేలపై కూర్చొని సీతారాముల కళ్యాణ ఘట్టం పూర్తయింతవరకు జైశ్రీరామ్ నామస్మరణతో కళ్యాణాన్ని తిలకించారు.

### భారీగా పోలీసు బందోబస్తు..

ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో కరీంనగర్ సీపీ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ భారీగా పోలీసుల బందోబస్తు నిర్వహించారు. ఉదయం నుంచే బైపాస్ రూట్‌లలో వాహనాలను మళ్లించారు. భక్తుల అధిక సంఖ్యలో రావడంతో పోలీసులు కొంత మందిని అడ్డుకోవడంతో ఇబ్బందులు పడ్డారు. ముందు అనుకున్న ప్రకారమే ప్రజా ప్రతినిధులు తో కొంత మందిని మాత్రమే లోపలికి పంపించి మిగతా వారిని ఆపివేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా కల్యాణం వేడుకలు సజావుగా జరగడంతో ఊపిరి పీల్చుకున్నారు.

### రైస్ మిల్లర్ల ఆధ్వర్యంలో మహా అన్నదానం

శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.కల్యాణ వేడుకలకు హాజరైన భక్తులకు జమ్మికుంట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యాక్రమం నిర్వహించారు..సుమారు 40వేల మంది కి సరిపడా భోజనాలు పలురకాల కూరగాయలతో చేపించారు..

### పలు స్వచ్ఛంద సంస్థల సామాజిక సేవ

వేసవి కాలం కావడం, ఎండ ఎక్కువగా ఉండడంతో ఇల్లందకుంట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ముందస్తుగానే వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.సత్యసాయి సేవా సంస్థ, కల్కిభగవన్ సేవ సమితి, శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు కళ్యాణ మండపంలో మంచి నీటిని, మజ్జిగను, పాలు బిస్కెట్లు బెల్లం పారకం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డిఓ రమేష్ బాబు,స్థానిక తహసిల్దార్ రాణి, ఆలయ ఈవో సుధాకర్, హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్, జమ్మికుంట రూరల్ సీఐ కిషోర్, ఇల్లందకుంట ఎస్సై రాజ్ కుమార్, వీణవంక ఎస్ఐ తిరుపతి, కరీంనగర్ జెడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ – గణపతి,ఇల్లందకుంట ఎంపీపీ సరిగొమ్ముల పావని– వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.










# కమనీయం రమనీయంగా జానకి రాముని కళ్యాణ మహోత్సవం

**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**
**భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకులు**

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి) : శ్రీరామనవమి సందర్భంగా బుధవారం మెట్ పల్లి పట్టణంలోని శ్రీ కోదండ రామాలయంలో కమనీయంగా రమనీయంగా జానకి రాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.దీనిలో భాగంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు దంపతులు, ఆలయ చైర్మన్ మహాజన్ నర్సింలు దంపతులు సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని ఇరుపక్షాల పెద్దలుగా అధ్యక్ష వహించి కల్యాణాన్ని ఘనంగా జరిపించారు. ప్రత్యేక కుంకుమార్చన జరిపారు అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు అవసరమైన ఏర్పాట్లను నిర్వాహకులు చేశారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళ్యాణమండపంలో వివాహ ఉత్సవం జరగగా ఆలయంలోనీ అర్చకులు అర్చనలు, పూజలు, హోమములు తదితర కార్యక్రమాలనునిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పాల్గొని శ్రీ సీత రాముని ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు, ప్రజలకు ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రానావేణి సుజాత, ఆలయ చైర్మన్ మహాజన్ నర్సింలు, ఎస్ ఆర్ ఎస్ పి ఈ ఈ వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ చారి,పోచయ్య శివకుమార్ లతో పాటు పలువురు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని సీతారాముల కల్యాణాన్ని విజయవంతం చేశారు.





## చూడముచ్చటగా సీతారాముల కళ్యాణ మహోత్సవం

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండలంలోని జగ్గసాగర్ రామాలయం లో ఉత్సవ మూర్తులను గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి ఎదుర్కోలు జరిపారు. ఇందులో భాగంగా ఇల్లందుల కృష్ణమాచారి పూస్తే మట్టెలు ఇవ్వగా వేద పండితుల మంత్రోచ్చారణ మధ్య శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం రామాలయంలో వేకువ జమున నుండి భక్తులు బారులు తీరి సీతారాములను దర్శించుకుని మొక్కులను చెల్లించుకొని సీతారాముల కళ్యాణాన్ని తిలకించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆత్మనగర్,కొండ్రికర్ల,రామాలచక్కపెట, గ్రామాల నుండి భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

## టిపిసిసి దువా కత్తర్ కన్వీనర్ గా నిజాముద్దీన్



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి) : హైదరాబాదులో జరిగిన గల్ఫ్ బాధితుల సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు టిపిసిసి ఎన్ఆర్ఐ సెల్ చైర్మన్ డాక్టర్ బిఎం వినోద్ కుమార్ మెట్ పల్లి పట్టణానికి చెందిన కాజా నిజాముద్దీన్ ను టిపిసిసి దువా కత్తర్ కన్వీనర్ గానియమించడం జరిగింది. నియామక పత్రాన్ని కాజా నిజాముద్దీన్ కు ఆయన అందించడం జరిగింది. నియామకం అయిన సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని ఆయన మిత్రులు ఘనంగా సన్మానం చేశారు. టిపిసిసి దువా కత్తర్ కన్వీనర్ గా ఎన్నికైన కాజా నిజాముద్దీన్ మాట్లాడుతూ గల్ఫ్ బాధితుల కోసం ఎల్లప్పుడుపోరాడుతానని వారికి అన్ని విధాల సహకారం అందజేస్తానని అన్నారు.ఈకార్యక్రమంలో కొత్త నవీన్, పిట్ల రాంప్రసాద్, అఖిల్, మతిన్ ,నాగరాజు, రవీందర్, రాజేందర్, మహేష్, మహమ్మద్ అజరుద్దీన్, పవన్, శ్రీకాంత్, శ్రీనాథ్ , మొయినుద్దీన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంజన్న సేవలో మెజిస్ట్రేట్స్



మల్యాల, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు ఆంజనేయ స్వామి బుధవారం వేములవాడ మెజిస్ట్రేట్ జ్యోతి,సిరిసిల్ల మెజిస్ట్రేట్ ప్రవీణ్,కరీంనగర్ మెజిస్ట్రేట్ హేమలత మంచిర్యాల్ మెజిస్ట్రేట్ స్వాతి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ అర్చకులు వేద పనులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు.

# కాంగ్రెస్ పార్టీలో నాయకులు, కార్యకర్తలకు గౌరవం

**బీఆర్ఎస్ పార్టీలో అవమానాలు తప్ప ఏమీలేదు**
**కాంగ్రెస్ నేత నేవూరి వెంకట్ రెడ్డి**




సిరిసిల్ల, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): కేటీఆర్ ను సిరిసిల్ల ఎమ్మెల్యేగా గెలిపించిన పాపానికి అవమానాలు తప్ప ఏమి మిగలలేదని, సెల్ఫీలు దిగి ఇండ్లలో ఫోటోలు పెట్టుకోవడం మాత్రమే మిగిలిందని కాంగ్రెస్ నేత, మాజీ సర్పంచ్ నేవూరి వెంకట్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంకిత భావంతో పార్టీకి కేటీఆర్ కు పనిచేసినందుకు అనేక మందిని బిచ్చం బతుకు చేశాడని, నాయకులు కార్యకర్తల కళకళ తగిలి టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిందని స్పష్టం చేశారు. పదేళ్లు తన భార్య ఎల్లారెడ్డిపేట సర్పంచిగా టిఆర్ఎస్ పార్టీలో పనిచేసి చాలా నష్టపోయామని తెలిపారు. అనేక అవమానాలకు గురయ్యామని, సొంత డబ్బులు ఖర్చు చేసి గ్రామాభివృద్ధి చేశానని పేర్కొన్నారు. ప్రజల మనసు దోచుకోవడానికి సొంత డబ్బులు ఖర్చు చేశానని, గ్రామ అభివృద్ధికి జిల్లాలోనే అత్యధిక నిధులు ఖర్చు చేయడం జరిగిందని అన్నారు. ఎల్లారెడ్డిపేటలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం సొంత స్థలం ఎకరం ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ ప్రభుత్వం నుంచి డబ్బులు ఇవ్వలేదని పేర్కొన్నారు. కేటీఆర్ కు దగ్గర అయినప్పటికీ ఆయన నుంచి నేను ఎలాంటి లబ్ది పొందలేదని వాపోయారు. పార్టీలో కార్యకర్తలు, నాయకులు ఎవరు కూడా సంతోషంగా లేరని అన్నారు. ఎల్లారెడ్డిపేట గ్రామ అభివృద్ధిలో భాగంగా డబ్బులు ఖర్చు చేశానని. 60 నుంచి 70 లక్షల డబ్బు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వం సర్పంచులకు తీవ్ర అన్యాయం చేసిందని, సర్పంచులు అప్పుల పాలయ్యారని తెలిపారు. సిరిసిల్ల నేత కార్మికులకు 260 కోట్లు బతుకమ్మ చీరలకు సంబంధించిన డబ్బులు గత ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని, ఈ పాపం కేసిఆర్, కేటీఆర్ లకే తగులుతుందని మండియపడ్డారు. గత ప్రభుత్వంలో కేటీఆర్ బంధువులతో పాటు నియోజకవర్గంలో ఓ పదిమంది నాయకులు మాత్రం బాగుపడ్డారని, తమను మాత్రం గుర్తించలేదన్నారు. గత ప్రభుత్వంలో ప్రగతిభవన్లోకి వెళ్లడానికి అనుమతి కోసం ఐదేళ్లు పట్టిందని, సిరిసిల్ల నియోజకవర్గంలోని అనేకమంది నాయకులు నాలాగే ఎంతో అవమానపడ్డారని గుర్తు చేశారు. కేటీఆర్ గచ్చిబౌలిలో ఉన్న 50 ఎకరాల భూమిలో నుంచి ఒక ఎకరం భూమి అమ్మితే 50 కోట్లు వస్తాయని, ఎకరం భూమి అమ్మి వచ్చిన డబ్బులు కార్యకర్తలకు, నాయకులకు ఇచ్చి కాపాడాలని సూచించారు. గత ఎన్నికల్లో జడ్పిటిసిగా పోటీ చేసే అవకాశం వచ్చిన కేటీఆర్ వద్దని మంచి స్థానం కల్పిస్తానని మాయమాటలు చెప్పి, జెడ్పిటిసిగా కాకుండా చేశాడని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీలో నాయకులకు. కార్యకర్తలకు ఎంతో గౌరవం ఉందని, బిఆర్ఎస్ నాయకులు ఆలోచించాలని, పేదల పార్టీ కాంగ్రెస్లోకి రావాలని కోరారు. తన కుటుంబం అనేక బాధల్లో ఉన్నప్పటికీ ఏ రకంగా కూడా కేటీఆర్ సహాయం చేయలేదని తెలిపారు. విసిగి చెంది బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు. అనేకమంది టిఆర్ఎస్ పార్టీలో ఉండి అప్పుల పాలై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిరిశెట్టి తిరుపతి, కౌన్సిలర్లు రెడ్డి నాయక్, కుడిక్యాల రవికుమార్, అర్బన్ బ్యాంకు డైరెక్టర్ నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కమనీయం రమణీయం శ్రీ సీతారాముల కళ్యాణం

**ఊరురా సీతారాముల కళ్యాణ టీవీ వీక్షణ**
**తిలకించిన భక్తులు**





మంథని,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) చైత్ర శుద్ధ నవమి గురువారం రోజున శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 9 గంటల 25 నిమిషములకు పుష్యమి నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశ సుముహూర్తమున మంథని పట్టణంలోని గోదావరి నది తీరమున గల శ్రీ సీతారామల ఆలయంలో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవంనకు శాస్రోత్తంగా జరిపించారు. ఈ కళ్యాణాన్ని ఆలయ కమిటీ నిర్వాహకుడు గట్టు రాము వేద బ్రాహ్మణులచే నిర్వహించారు. అనాదిగా పట్టణంలోని దహగం లింగన్న జ్యోతి ల స్వగృహంలో కొల్లారపు వెంకట్రాం ఈ కళ్యాణ వేడుకలు నిర్వహించారు. అలాగే మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయాల్లో ఈ కళ్యాణ మహోత్సవం చూడముచ్చటగా జరిగింది. అనాదిగా పట్టణంలోని దహగం లింగన్న అదే విధంగా మంథని మండలంలోని శ్రీ అయ్యప్ప స్వామిఆలయంలో, కన్నాలలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో, మైదుపల్లి, ఉప్పట్ల, విలోచవరం, శ్రీరామ నగర్, సూరయ్య పల్లె తదితరు గ్రామాల్లోని ఆలలయాల్లో శ్రీ సీతారామ చంద్రుల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిపించారు. కళ్యాణం అనంతరం అన్ని ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీల నిర్వాహకులు తెలిపారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని సీతారాముల అక్షింతలతో దీవెనలు అందుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.

# వైభవంగా శ్రీరామనవమి వేడుకలు



కథలాపూర్, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి): మండలంలోని రామాలయాలు బుధవారం శ్రీరామ నామంతో మార్మోగాయి. శ్రీరామనవమి సందర్భంగా అంబారిపేట, పోసానిపేట, చింతకుంట, భూషణ్రావుపేట, దులూరు, సిరికొండ గ్రామాల్లోని రామాలయాల్లో సీతారాముల కల్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పుష్పాలంకరణ, స్వామివార్లకు అభిషేకం, సహస్రనామార్చన, ఆంజనేయ స్వామికి ఆకు పూజలు చేశారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివార్లను దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారి కళ్యాణోత్సవంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం భక్తులకు పానకం, వడపప్పులను తీర్థప్రసాదాలుగా అందించి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీగా జీవన్ రెడ్డి గెలువాలని శ్రీ కోదండ రాముల ఆలయంలో రాజన్న, సత్యనారాయణ ప్రత్యేక పూజలు



బీరుపూర్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి): బీరుపూర్ మండలం కొల్వాయి గ్రామంలో శ్రీ కోదండ సీతారాముల ఆలయంలో శ్రీరామ నవమి జయంతి సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాంకాలి రాజన్న జగిత్యాలకు చెందిన పుల్లూరి సత్యనారాయణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా అత్యధిక మెజారిటీతో గెలువాలని జీవన్ రెడ్డి పేరు మీద ప్రత్యేక అర్చనలు చేపించి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం రాజన్న సత్యనారాయణ మొక్కులు చెల్లించుకోని పండ్లు స్వీట్స్ పంచిపెట్టారు.

## వేంపేటలో ఘనంగా సీతారాముల కళ్యాణం



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి మండల వేంపేట గ్రామంలో బుధవారం శ్రీ రామకృష్ణ సంకీర్తన మండలి ఆధ్వర్యంలోసత్యానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ హరి తీర్థ స్వామి సారథ్యంలో శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆచార్య శ్రీహరి తీర్థ స్వామి, శ్రీ వీరజ నంద తీర్థ స్వామి, మాత పరమేశ్వరి, మండల వ్యవస్థాపక అధ్యక్షులు గాజంగి బాలయ్య, డాక్టర్ రాజంగి రాజ మల్లయ్య, మారంపల్లి శ్రీనివాస్ లతో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంజన్న సన్నిధిలో శ్రీసీతారాముల కళ్యాణం



మల్యాల, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మల్యాల మండలం ముత్యంపేట గ్రామం కొండగట్టు అంజన్న సన్నిధిలో బుధవారం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపై స్వాములు భక్తుల సమక్షంలో ఆలయ సంప్రదాయాల ప్రకారం శాస్రోకంత్నగ వేద పండితులు అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ అధికారులు వేద పండితులు అర్చకులు భక్తులు సిబ్బంది పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

జమ్మికుంట, ఏప్రిల్17( ప్రజా జ్యోతి): జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట లో గల శ్రీ లక్ష్మీ చెన్న కేశవ స్వామి ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం వేద పండితులు డింగరి ప్రవీణాచార్యులు, ఎల్బాక పణి శర్మ, దేశ్ముఖ విజయ శర్మ, నరేందర్ శర్మ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు కల్యాణ ఘట్టం కన్నుల పండుగగా తిలకించి శ్రీరామనామ జపంతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఆకుల రాజేందర్, ఆకుల మహేం దర్, మూదాం తిరుపతిలు, కౌన్సిలర్ భోగం సుగుణ సమ్మ య్య, నాయకులు భోగం వెంకటేష్, మూదం మధు, శ్రీకాంత్, మోహ న్, ఆకుల అశోక్ హైలేష్, దొంకటి కోటి, పూదరి అని ల్, తోడేటి అనిల్, ఇల్లందుల వెంకటేష్, కటకోజుల రవి, బ్ర హ్మం, గుర్రపురాజు, గణేష్, మహిళాలు, భక్తులు పాల్గొన్నారు.

## రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా



ప్రజా జ్యోతి కేశవపట్నం: మండల పరిధిలో తాడికల్ కేశపట్నం కన్నాపూర్ చింతల పల్లె పెల్లి ఎర్రడపల్లి పలు గ్రామాల్లో రామాలయల్లో హనుమాన్ దేవాలయాల్లో శ్రీరామ నవమి సందర్భంగా రాములోరి కళ్యాణం వేదమంత్రాల నిత్య తోరణాలతో పెల్లి పందిరిలో బుధవారం నాడుదేవాలయాల్లో భక్తులు పూజారులు నిర్వహించారు సీతారాముల కల్యాణానికి పట్టు వస్త్రాలు ఆభరణాలు అలంకరించి భక్తులకు కనువిందుగా కళ్యాణం చూపించారు భక్తులు మాజీ ప్రజాప్రతినిధులు భక్తులకు కళ్యాణం అనంతరం అన్నదానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కల్యాణం



కోరుట్ల ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి: పట్టణంలో నీ సాయిరా నది తీరంలో గల సీతారామాలయంలో సీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీరామనవమిని పురస్కరించుకుని సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే స్వామివారికి ప్రత్యేక పూజారి కార్యక్రమాలను నిర్వహించారు. అధ్యక్షులు వన తడుపుల మురళి ఆధ్వర్యంలో ఈ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం పట్టణ పురవీధుల గుండా పల్లకి సేవలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాయికాలి రమేష్ రవి పెడిమల్ల రాజు గంగాధర్ అర్చకులు శివ మరియు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# కాగితాలపైనే ప్లాంటేషన్

**ప్లాంటేషన్ లో మొక్కలు లేకున్నా వాచర్ ను నియమించి జీతం తీసుకుంటున్న అధికారి**

కోనరావుపేట ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి): నాటిన మొక్కలను సంరక్షించకపోయినా అవి ఉన్నాయని ఉన్నతాధికారులను నమ్మిస్తూ కాగితాలకే ప్లాంటేషన్ ను పరిమితం చేసి ప్రభుత్వం నుండి వాటి నిర్వహణకు అధిక మొత్తంలో వచ్చిన బిల్లులు పొందుతూ జేబులు నింపుకుంటున్నాడు ఓ అటవీ శాఖ అధికారి. వివరాలలోకి వెళ్తే రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకటాపూర్ సెక్షన్ శివంగలపల్లి బీట్ పరిధిలో 2022-23 సంవత్సరంలో కంపార్ట్మెంట్ నెంబర్ 176/3లోని 11 హెక్టార్లను ప్యాచ్ 1 ప్యాచ్ 2 ప్యాచ్ 3 మూడు భాగాలుగా ఏర్పాటు చేసి అందులో సుమారు 11 వేల మొక్కలను అటవీ శాఖ ఆధ్వర్యంలో నాటారు.కానీ అందులో నాటిన 12 రకాలు వేప, రావి,మర్రి, మెడీ, వేరుమడ్డి, అల్లనేరేడు, చింత, నమిలినర,కనుగు,తాని, జిట్రేగి,పనస మొదలగు ఏ ఒక్క మొక్కను కూడా అధికారులు సంరక్షించకుండా పూర్తిగా విఫలమయ్యారు . అంతేకాకుండా అందులో లేని మొక్కలు ఉన్నాయంటూ ఉన్నతాధికారులను నమ్మిస్తూ ఇప్పటివరకు వాటి నిర్వహణకు అయ్యే ఖర్చులు, మరియు వాచర్ లను నియమించామని వారి జీతాలను దండుకుంటున్నాడు ఓ ఫారెస్ట్అధికారి.లక్షల రూపాయల ప్రభుత్వ ధనంతో ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ను సంరక్షించని సెక్షన్ ఆఫీసర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదే విషయమై సిరిసిల్ల రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ రావు ను వివరణ కోరగా మొదటి సారి నాటిన మొక్కలను గ్రామస్తులు ధ్వంసం చేశారని,వాటి స్థానంలో కొత్త మొక్కలను నాటి అక్కపల్లి గ్రామానికి ఓ వ్యక్తిని కూడా వాచర్ గా నియమించామని చెప్పడం గమనార్హం.కానీ నాటిన మొక్కల స్థానంలో ఒక్క మొక్క కూడా లేకపోవడం,అధికారులు నియమించిన వాచర్ ప్లాంటేషన్ లో లేకపోవడం తో గ్రామస్తులు పలు అనుమానలను వ్యక్తం చేస్తున్నారు.




# వైభవంగా సీతారాముల కళ్యాణం

ఇల్లంతకుంట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) శ్రీరామనవమి వేడుకలను మండల ప్రజలు వివిధ గ్రామాలలో బుధవారం రోజున అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకుజాము నుంచి రామాలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. రామోజీపేటలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం దేవస్థానం ఘనంగా నిర్వహించింది. ఆలయంలో ఉదయం నుండి శ్రీ సీతారామస్వామికి కళ్యాణోత్సవానికి ముందుగా లోక కళ్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పం పాటించి కళ్యాణోత్సవ కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతికి పూజ, వృద్ధి అభ్యుదయాలను కాంక్షిస్తూ పుణ్యాహవాచనం, కంకణ పూజ, యజ్ఞోపవీత పూజ, నూతన వస్త్ర సమర్పణ, వరపూజ, ప్రవర పఠన, మాంగల్య పూజ, శ్రీ సీతాదేవికి మాంగల్య ధారణ, తలంబ్రాలు, మొదలైన కార్యక్రమాలతో శాస్త్రోక్తకంగా సాంప్రదాయబద్ధంగా కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానం భక్తులకు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ పాల్గొన్నారు. మండల కేంద్రంలో సీతా రాముల కల్యాణ విగ్రహ మూర్తుల శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి, ఎంపిటిసి కరివేద స్వప్న కరుణాకర్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనంతగిరి వినయ్ కుమార్, నాయకులు ఐలయ్య యాదవ్, నవీన్ రెడ్డి , యాస తిరుపతి భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీతారాముల కళ్యాణం

**వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్**

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి): జిల్లా వ్యాప్తంగా పలు ఆలయాల్లో శ్రీరామ నవమి వేడుకలు అంగారంగ వైభవంగా జరిగాయి. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయం విద్యానగర్ ఎడ్ల అంగడి రామాలయం చిన్నగట్టు అంజన్న దేవాలయం మార్కండేయ దేవాలయాల్లో శ్రీరామ నవమి సందర్భంగా బుధవారం నిర్వహించిన కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్త శ్రదలతో సీతారాముల కళ్యాణాన్నీ వీక్షించారు. ఆలయాల్లో రామనామ జపం జై శ్రీరామ్ నినాదాలతో భక్తులు దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోదండ రామాలయంలో స్వామి వారిని ఎమ్మెల్సీ నిజామాబాద్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి దర్శించుకుని వేడుకల్లో పాల్గొన్నారు. మార్కండేయ స్వామి ఆలయంలో జరిగిన రాములోరి కళ్యాణంలో స్వామివారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలను జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దంపతులు సమర్పించి వేడుకల్లో పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ సతీమణి అహల్య, చంద్రకృష్ణా రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ చిట్ల శంకర్, కౌన్సిలర్ చుక్క నవిన్ కుమార్, జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు ఎన్నాం కిషన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా శ్రీరామనవమి కల్యాణోత్సవ వేడుకలు

**జైశ్రీరామ్ నినాదంతో మారుమోగిన ఆలయాలు**

**ఆలయాలల్లో పోటెత్తిన భక్తులు**



ముత్తారం:ఏప్రిల్ ,17 (ప్రజా జ్యోతి) ముత్తారం మండలంలో శ్రీరామనవమి వేడుకల సందర్భంగా ఇవ్వాల ఉదయం నుండి ఆలయాలకు భక్తులు పోటెత్తారు సీతారాముల కళ్యాణం ఎంతో వైభవోపేతంగా నిర్వహించేందుకు ఆలయా కమిటీ భక్తులు సిద్ధమయ్యారు. మండలంలోని గ్రామాలలో అన్ని పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు ముత్తారం, అడవి శ్రీరాంపూర్, ఓడేడు కేసనపల్లి హరిపురం పోతారం లక్కారం, రామాలయాల వద్ద కళ్యాణ వేదికలు ఏర్పాటు చేశారు.భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు మంచి నీరు, మజ్జిగ, అన్నదానం ఆలయ కమిటీ సంస్థల నిర్వాహకులు ఏర్పాటు చేసి భక్తులకు ప్రసాదించారు భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో హనుమాన్ స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు.

## శ్రీ సీతారాముల సేవలో కొండ దేవయ్య దంపతులు

వేములవాడ, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని గాంధీ నగర్ పంచముఖ హనుమాన్ దేవాలయంలో శ్రీరామనవమి వేడుకలను బుధవారం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య, ట్రస్ట్ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కొండ దేవయ్య-లక్ష్మి దంపతులు వారి ఇంటి నుండి గత 20 సంవత్సరాలుగా ఆనవాయితీగా పట్టు వస్త్రాలు తలంబ్రాలు తీసుకువచ్చి, స్వామివారి కళ్యాణము వైభవంగా ఘనంగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచముఖ హనుమాన్ దేవాలయము ట్రస్ట్ సభ్యులు ఓడ్యాల ప్రకాశం, తీగల రవీందర్ గౌడ్, కొండ కనకయ్య, కొండ నర్సయ్య, కొమ్మ శంకర్, జంగిటిదేవరాజ్, జంగిటిసంజీవ్, డాక్టర్ రవీందర్, ఆకుల శ్రీనివాస్, నార్ల రాజేశం, ఓనారపు రాజ శేఖర్, నగుబోతు విష్ణు, మ్యానా శ్రీనివాస్, సంతోష్, తూప్కారిసత్తయ్య, తూప్కారి రాములు, తమ్మిశెట్టి రమేష్, చిర్లవంచ లక్ష్మీరాజము, భక్తులు పాల్గొన్నారు.





## రాములోరిని దర్శించుకున్న మంత్రి పొన్నం దంపతులు

జమ్మికుంట, ఏప్రిల్17(ప్రజా జ్యోతి): అపర అయోధ్య ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శ్రీ రామ నవమి సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు... అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మరో అపర భద్రాది గా పేరుపొందిన ఇల్లందకుంట లో కన్నుల పండుగగా రాములోరి కళ్యాణ వేడుకలు జరుగుతాయన్నారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పటికి తమ పార్టీ నాయకులు, అధికారులు కలిసి వైభవంగా ఏర్పాట్లు చేశారని చెప్పారు.గతంలో పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఇల్లందకుంట అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం అని పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు....బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆలయాన్ని పట్టించుకోలేదు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు...ఇప్పుడు తమ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని పూర్వ వైభవం తీసుకోస్తామని అన్నారు....ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఈ సారి ఏ కార్యక్రమాలు చేపట్టలేక పోయాం అని అయినప్పటికీ రానున్న రోజులలో రాములోరి కళ్యాణ వేడుకలను రాష్ట్ర స్థాయి వేడుకలుగా గుర్తిస్తామన్నారు. వచ్చే ఏడాది కని విని ఎరుగని స్థాయిలో ఏర్పాట్లు చేస్తామని అన్నారు.

## ఘనంగా సీతారాముల కళ్యాణం



జమ్మికుంట లో పట్టు వస్త్రాలు సమర్పించిన మున్సిపల్ చైర్మన్

జమ్మికుంట, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి) : శ్రీరామనవమి సందర్భంగా బుధవారం రోజు జమ్మికుంట పట్టణంలోని రామాలయంలో ఘనంగా సీతారాముల కళ్యాణం మహోత్సవం ఘనంగా నిర్వహించారు . జమ్మికుంట రైల్వే స్టేషన్ ఆవరణలోని రామాలయంలో జరిగిన కళ్యాణానికి స్థానిక మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వరరావు స్వామి వారికి ముత్యాల తలంబ్రాలను ,పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను,అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు,వారి కుమారుడు అభినయ్ రావు,ఆలయ అర్చకులు,కమిటీ సభ్యులు, భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణకు పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

గంభీరావుపేట ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి): గంభీరావుపేట కేంద్రానికి చెందిన లక్కిరెడ్డి లాస్య వారి భూమిలోకి అక్రమంగా అదే గ్రామానికి చెందిన లాక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి చొరబడినారని కోర్టును ఆశ్రయించిన అయినప్పటికీ అక్రమంగా భూమిలోకి చొరబడి చెట్లు నటి చుట్టూ కంచె వేషి భయభ్రాంతులకు గురిచేస్తున్నరని స్థానిక పోలీస్ స్టేషన్ లో లాస్య ఫిర్యాదు చేయగా వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపిన ఎస్సై రామ్మోహన్

# పకడ్బందీగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ

**ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ**

**పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**

**నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**




సిరిసిల్ల, ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి): లోక్ సభ ఎన్నికలు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ,తుది ఓటరు జాబితా రూపకల్పన పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని, ఏప్రిల్ 26 నాటికి తుది ఓటరు జాబితా రూపొందించాలని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికలలో ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ పై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలన్నారు. పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు క్షేత్రస్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడ మాకు అందలేదనే ఫిర్యాదులు రావద్దని అన్నారు. ఏప్రిల్ 18న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని , ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోటీ చేసే తుది అభ్యర్థుల జాబితా ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పోటి చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు ప్రీ వెరిఫికేషన్ డెస్క్ వద్ద పరిశీలించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి సాధ్యమైనంతవరకు ప్రత్యేక ఎంట్రీ ఎగ్జిట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో వీడియోగ్రాఫీ, ఫోటో గ్రాఫీ జరగాలని, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని, నామినేషన్ల స్వీకరణ పై ప్రతి రోజు నివేదికలను సమర్పించాలని, ప్రతి రోజూ దాఖలైన నామినేషన్, అభ్యర్థుల అఫిడవిట్ లు పారదర్శకంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు రమేష్, రాజేశ్వర్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణకు తీసుకోవల్సిన జాగ్రత్తలపై మాక్ డ్రిల్ నిర్వహణ

**స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్**



పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి) ఏప్రిల్ -17: అఖిల భారత అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా 4వ రోజు జిల్లాలోని పలు ఆసుపత్రులలో వైద్య సిబ్బందికి అగ్ని ప్రమాదాలు సంభవించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగిందని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ డి.శ్రీనివాస్ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా 4వ రోజు జిల్లాలోని శ్రీకృష్ణ హాస్పిటల్, మల్లికార్జున హాస్పిటల్, తిరుమల హాస్పిటల్ లలో మార్క్ డ్రిల్ నిర్వహించి, వైద్యులకు, వైద్య సిబ్బందికి ఎలక్ట్రికల్ ఫైర్స్ సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ సేఫ్టీ సిస్టమ్, ఎమర్జెన్సీ డోర్ కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా హాస్పిటలలో ఎలక్ట్రికల్ ఫైర్స్ జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రోగులను రక్షించే విధానం వైద్య సిబ్బందికి వివరిస్తూ, హాస్పిటల్ గోడలపై గోడప్రతులను, స్టిక్కర్లను అంటించి పాంప్లెట్స్ పంచడం జరిగిందనీ తెలిపారు. అనంతరం మరో హాస్పిటల్ కి వెళ్తున్న సమయంలో కొలనూరు గ్రామంలో అగ్ని ప్రమా ద వార్త తెలుసుకొని హుటాహుటిన బయలుదేరి ప్రమా దాన్ని నివారించడం జరిగిందని, కర్రే లక్ష్మా రెడ్డి కి చెందిన గడ్డివాము అగ్నిప్రమాదానికి గురైం దని, దాదాపుగా 20 వేల రూపా యలు నష్టం జరిగిందని ఫైర్ ఆఫీసర్ తెలి పారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో సిఐ కృష్ణ, లీడింగ్ ఫైర్ మాన్ పి.మనోహర్, ఆపరేటర్ డ్రైవర్ పి.చంద్రయ్య, ఫైర్ మాన్ లు కే.శ్రీనివాస్, పి.నరేందర్, వైద్యసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# పార్టీలు మారే వాహాజుద్దీన్ కు ఎంఐఎం కు ఎలాంటి సంబంధం లేదు

**ఎంఐఎం నుంచి కాంగ్రెస్, అనంతరం బీఆర్ఎస్..ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ లో చేరిన వాహాజుద్దీన్**

**ఎంఐఎం పేరు చెప్పుకుని కాంగ్రెస్ లో చేరాడని చెప్పుకోవడం సిగ్గుచేటు**

**తీవ్రంగా ఖండించిన ఎంఐఎం నేతలు**




కరీంనగర్, ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి: ఊసరవెల్లి కంటే వేగంగా రంగులు మార్చుతూ, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి వంత పాడుతూ, అధికార దాహంతో పార్టీలు మార్చే వాహజొద్దీన్ అనే వ్యక్తికి ఎంఐఎం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని ఎంఐఎం పార్టీ నాయకులు స్పష్టం చేశారు. బుధవారం ఎంఐఎం పార్టీ నగర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో పలువురు ఎంఐఎం నేతలు మాట్లాడారు. 2020 మున్సిపల్ ఎన్నికల సందర్భంగా, ఎంఐఎం పార్టీని వెన్నుపోటు పొడిచి, ఎంఐఎం పార్టీకి ప్రెస్ క్లబ్ లో మీడియా ఎదుట రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరిన వాహాజుద్దీన్, అప్పటి కాంగ్రెస్ నేత, ప్రస్తుత మంత్రి పొన్నం ప్రభాకర్ తో మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారం చేశాడని, అనంతరం 2023 అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నాడని, ఇప్పుడు 2023 పార్లమెంట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ లో చేరిన వాహాజుద్దీన్, ఎంఐఎం పార్టీ పేరు వాడుకోవడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. ఇతర పార్టీల నుంచి వచ్చాడంటే ఉనికిని కోల్పోతాడని గ్రహించి, ఎంఐఎం పార్టీ పేరును వాడుకోవడం సిగ్గుచేటు అన్నారు. వాహాజుద్దీన్ ఏపార్టీల్లోనైనా చేరొచ్చని, ఎన్ని కండువాలైనా మార్చుకోవచ్చు తమకు అభ్యంతరం లేదని, ప్రస్తుతం వాహాజుద్దీన్ ఏ పార్టీలో ఉన్నాడో అదే పార్టీ పేరు చెప్పుకొని, పార్టీ మారాలి కానీ, ఎంఐఎం పార్టీకి రాజీనామా చేసి సుమారు ఐదు సంవత్సరాలు గడిచినప్పటికీ, బుధవారం ఎంఐఎం పార్టీ మాజీ అధ్యక్షుడు కాంగ్రెస్ లో చేరాడనీ, వివిధ దినపత్రికల్లో, మీడియాలో రావడంతోనే, తాము మీడియా ముందుకు వచ్చి, వివరాలను కూలంకషంగా వివరించామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి చౌకబారు ప్రకటనలు మానుకోవాలని వాహాజుద్దీన్ కు హితవు పలికారు. ఈసమావేశంలో 3వడివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ సాజిద్, 25వ డివిజన్ అధ్యక్షుడు షేక్ సలీం, 4వ డివిజన్ నేత మతీన్, నాయకులు ఖలీఫ్, షెహ్ బాజ్ ఖాన్, అస్లం, హమీద్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.






# అంగరంగ వైభవంగా శ్రీ సీతా రాముల కళ్యాణం

**ఉత్సవ విగ్రహాలను బహుకరించిన భక్తుడు**

**జిల్లాలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు**

జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) : జగిత్యాల జిల్లాలో శ్రీరామ నామ వేడుకలను బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా రామాలయాలతో పాటు ఆయా దేవాలయాల్లో శ్రీ సీతా రాముల కళ్యాణోత్సవాలను వైభవంగా నిర్వహించారు. కాగా జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో బుధవారం శ్రీ సీతా రాముల కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. 42 మంది హనుమాన్ దీక్షా పరుల ఆధ్వర్యంలో సకల సౌకర్యాలు కల్పించి కళ్యాణ ఏర్పాట్లు ఘనంగా చేశారు. స్వామి వారి ప్రసాదంగా భక్తులకు అన్నదానం కూడా నిర్వహించారు. ఆలయ అర్చకులు, వేద పండితులు మంత్రోచ్ఛారణలతో పలు ప్రత్యేక పూజలు చేసి శ్రీ సీతా రాముల ఉత్సవ విగ్రహాలకు కళ్యాణం జరిపారు. పలువురు ప్రముఖులు, వివిధ పార్టీల నేతలు, హనుమాన్ దీక్షా పరులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. బుగ్గారం గ్రామానికి చెందిన ఎలగందుల శ్రీకాంత్ – స్వాతి అనే భక్తులు బహుకరించిన "శ్రీసీతా రామ – లక్ష్మణ ఆంజనేయ" ఉత్సవ విగ్రహాలతో కళ్యాణ ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రముఖులు దాతలను అభినందించారు. ఆయా కార్యక్రమాల్లో భక్తుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కార్పొరేట్ కళాశాల స్కీమ్ క్రింద నమోదు చేసుకొనుటకు ఏప్రిల్ 27 లోపు ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేయాలి

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం.నాగైలేశ్వర్**

**ఏప్రిల్ 29 లోపు ఆన్లైన్ దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలి**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి) ఏప్రిల్ -17: 2024-25 సంవత్సరానికి రెప్యూటెడ్ (కార్పొరేట్) జూనియర్ కళాశాల స్కీం క్రింద నమోదు చేసుకొనుటకు జూనియర్ కళాశాలలు ఆన్ లైన్ లో ఏప్రిల్ 27 లోపు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. నాగైలేశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.2024-25 విద్యా సంవత్సరమునకు కార్పొరేట్ జూనియర్ కళాశాలల స్కీం క్రింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, దివ్యాంగులు, ఈబీసీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రైవేట్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు కల్పించుటకు గాను, పెద్దపల్లి జిల్లాలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి రెప్యూటెడ్ జూనియర్ కళాశాలలను నూతనముగా ఎంపిక చేయుటకు రెసిడెన్సియల్ వసతి కలిగిన, విద్యా బోధన లో ఉన్నత ప్రమాణాలు కలిగి, కాంపిటెటివ్ పరిక్షలలో ఎక్కువ సంఖ్య ఉత్తీర్ణతా శాతము కల్గినటువంటి జూనియర్ కళాశాలల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందన్నారు ఆసక్తి గల కళాశాలలు తమ కళాశాలల యొక్క 5 సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటుగా ఈ-పాస్ వెబ్ సైట్ (https://telanganaepass.cgg.gov.in) ద్వారా తమ కళాశాలల యొక్క ఈపాస్ యూజర్ ఐడి, పాస్ వర్డ్ తో లాగిన్ అయి ఏప్రిల్ 27 లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, సదరు కళాశాలలు ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసుకున్న తరువాత తమ దరఖాస్తులకు కళాశాల యొక్క బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అనుబంధ దృవీకరణ పత్రం, భవనము, హాస్టల్ వసతి వివరాలు, క్లాసు రూమ్స్ , డార్మిటరీ వివరాలు, అకాడమిక్ రికార్డు, (ఇంటర్మీడియట్ రిజల్ట్ లో కళాశాల ఉత్తీర్ణతా 90 శాతం, మొదటి శ్రేణిలో 50 శాతం ఉత్తీర్ణతా కలిగి ఉండాలి), ఐ.ఐ.టి/జె.ఇ.ఇ./ఎ.ఇ.ఇ.ఇ.ఇ/యం.సెట్ కాంపిటేటివ్ పరీక్షలో సాధించిన ఫలితాల వివరాలు, ఫ్యాకల్టి వివరాలు ( సీనియారిటి వివరాలు), కళాశాల ల్యాబ్ , లైబ్రరీ వివరాలను జతచేసి ఏప్రిల్ 29 సాయంత్రం 5 గంటల లోగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఉన్న షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు. ఎంపిక కాబడిన కళాశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు క్రింద ప్రతి విద్యార్థికి 35 వేల రూపాయలు, ప్రతి విద్యార్థికి పాకెట్ మనీ క్రింద మూడు వేల రూపాయలు ప్రతి సంవత్సరం మంజూరు చేయబడుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.





# కమనీయం కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం





రాయికల్, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి) : మండలంలోని రామాజీపేట గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం కన్నుల పండుగ జరిగింది. శ్రీరామనవమి పురస్కరించుకొని ఆలయంలో ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక శివాలయం నుండి శ్రీరాముని ఉత్సవ మూర్తిని ఊరేగింపు తీసుకువచ్చి, సీతమ్మను ఆలయ వద్ద నుండి మేళా తాళాలు నడుమ, భక్తుల భగవాన్ నామస్మరణ మధ్య ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణం ను వేద పండితులు చెరుకు రాజేశ్వర శర్మ, హరి శంకర్ శర్మలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళ్యాణానికి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఓడిబియ్యాన్ని సమర్పించి తమ మొక్కలు చెల్లించుకున్నారు. కళ్యాణ మహోత్సవానికి మాజీ మంత్రి, నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డికి అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధిలో భాగంగా కళ్యాణ మండప వేదిక నిమిత్తం నీదురు మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఎంపీ ఎన్నికల అనంతరం కళ్యాణ వేదిక నిర్మాణం కోసం 20 లక్షలు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు నాయకులు జీవన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. అలాగే ఇట్టి కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పడాల తిరుపతి హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలరాజు, ప్రధాన కార్యదర్శి చల్ల రాజేందర్, ఉపాధ్యక్షులు బోయిని నరేందర్, కోల శంకర్, కోశాధికారి అయిండ్లెని గంగారెడ్డి, ఎంపీటీసీ ఆకుల మహేష్, మాజీ సర్పంచ్ వాసరి రవి, మాజీ ఉప సర్పంచ్లు హరీష్ రావు, లింగారెడ్డి, స్థానిక నాయకులు రాంపతి రావు, సత్యం గౌడ్, మోహన్ రెడ్డి, సుధీర్ రెడ్డి, మల్లారెడ్డి, కిరణ్ కుమార్, ఏనుగంటి రవి, కృష్ణారెడ్డి, లింబయ్య, శ్రీనివాసరావు, లక్ష్మీపతి, రాములు, రాజేశ్వరరావు, భూమేష్ రమేష్, గంగారెడ్డి, తిరుపతి, గంగాధర్, రాజు, నందు, కాంగ్రెస్, బీజేపీ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వెలసిన రాముల వారి విగ్రహం**

రాయికల్ మండలం అల్లీపూర్ సింగారావుపేట గ్రామాల మధ్య ఉన్న రాములోరి బిలుకు పైన వెలిసినటువంటి రాముల వారి విగ్రహాలు రాములోరి పాదాల వద్ద గ్రామస్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ మాజీ సర్పంచ్ బాలే శోభారాణి, మాజీ ఎంపీటీసీ బాలే చంద్రశేఖర్, మాల్యాపు మురళి, బర్ల లవన్, వేముల సతీష్, వేణు రావు, మిట్టపల్లి రాజేందర్, నామని సుమన్, అనుమల్ల విజయ్, జంగిలి జగన్, కట్ట రాజేష్, సంతోష్, బొమ్మ కంటి ఉమేష్, జనార్ధన్, కట్ట చంద్రకళ, జంగిలి లక్ష్మి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా నామినేషన్ స్వీకరణ ప్రక్రియ

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

**ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల స్వీకరణ**

**పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి**

**నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**నామినేషన్ స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**

పెద్దపల్లి ప్రతినిధి, (ప్రజా జ్యోతి), ఏప్రిల్ -17: లోక్ సభ ఎన్నికలు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పూర్తిపారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ, తుది ఓటరు జాబితా రూపకల్పనపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, పెండింగ్ ఓటర్ నమోదు దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. రాబోయే లోక్ సభ ఎన్నికలలో ఓటర్ స్లిప్పులు ప్రతి ఓటరుకు చేరేలా చర్యలు తీసుకోవాలని, ముందస్తుగానే ఓటరు స్లిప్పుల పంపిణీ చేపట్టాలని, ఓటర్ స్లిప్పుల పంపిణీ షెడ్యూల్ పై పోటీ చేసే అభ్యర్థులకు, రాజకీయ పార్టీలకు ముందస్తుగా సమాచారం అందించాలని అన్నారు. పోటీ చేసే అభ్యర్థులు వివిధ రాజకీయ పార్టీలు నియమించిన పోలింగ్ ఏజెంట్లు క్షేత్ర స్థాయిలో బూత్ స్థాయి అధికారులు ఓటర్ స్లిప్ లు పంపిణీ చేసే సమయంలో పాల్గొనవచ్చని, ఓటరు స్లిప్పుల పంపిణీ పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎక్కడ కూడా అందలేదనే ఫిర్యాదులు రావద్దని అన్నారు. ఏప్రిల్ 18న రిటర్నింగ్ అధికారులు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని , ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఉంటుందని అన్నారు. నామినేషన్ స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ, పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, స్వతంత్ర అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు, బ్యాలెట్ పేపర్ రూపకల్పన వంటి అంశాలను ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ నేపథ్యంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని, పోటి చేసే అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. నామినేషన్ దాఖలుకు ముందు ప్రీ వెరిఫికేషన్ డెస్క్ వద్ద పరిశీలించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి సాధ్యమైనంత వరకు ప్రత్యేక ఎంట్రీ, ఎగ్జిట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పూర్తి స్థాయిలో వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ జరగాలని, రిటర్నింగ్ అధికారి చాంబర్ లో సిసి కేమేరాలు ఏర్పాటు చేయాలని, నామినేషన్ల స్వీకరణపై ప్రతిరోజు నివేదికలను సమర్పించాలని, ప్రతి రోజూ దాఖలైన నామినేషన్ అభ్యర్థుల అఫిడవిట్ లు పారదర్శకంగా ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ, నామినేషన్లు దాఖలు సమయంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, అభ్యర్థి ప్రతిజ్ఞ రిటర్నింగ్ అధికారి ముందు చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతిరోజు నమోదు అవుతున్న నామినేషన్లు సెట్ల వారీగా సమాచారం పకడ్బందీగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థి ఫోటో సాఫ్ట్ కాపీ, హార్డ్ కాపీ తీసుకోవాలని అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించడం జరుగుతుందని, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమా నాయక్, బి.గంగయ్య, కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ తహసిల్దార్ రాజ్ కుమార్, రామగుండం తహసిల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, డి.టి. ప్రవీణ్, సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

# అపర అయోధ్య లో పట్టు వస్త్రాలు తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

జమ్మికుంట,ఏప్రిల్17( ప్రజా జ్యోతి): అపర అయోధ్యగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం కు సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఎం ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పట్టు వస్త్రాలను, తలంబ్రాలను స్థానిక ఎన్ ఎస్ యు ఐ నాయకుల, యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో సమర్పించారు.. గత ఉప ఎన్నికల నుండి హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటిస్తూ నియోజకవర్గ ప్రజలకు నాయకులకు ఆప్యాయంగా ఉంటూ శ్రీ సీతారామ స్వామి ఆశీస్సులతో తను ఎమ్మెల్సీ స్థాయికి ఎదిగిన సందర్భంలో మొక్కు తీర్చుకొనుటకు ఎలక్షన్ కోడ్ నిబంధన కారణంగా తను స్వయంగా రాలేక తమతో ఆలయ అర్చకులకు అందించాల్సిందిగా కోరారని ఎన్ ఎస్ యు ఐ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

